సూర్య
17వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామారాజు జిల్లా
ఆదివారం,21 జనవరి 2024 8పేజీలు

## ఈవీఎం, వీవీప్యాట్ గోదాము భద్రతకు చర్యలు

**- జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా**



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** కాకినాడ కలెక్టరేట్ వద్ద ఉన్న ఈవీఎం, వీవీప్యాట్ గోదామును శనివారం జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా..రెవెన్యూ, ఎన్నికలు, అగ్నిమాపక శాఖల అధికారులతో కలిసి ఈవీఎంల రక్షణ, భద్రతకుసంబంధించి చేపడుతున్న ఏర్పాట్లను పరిశీలించి, అధికారులనువివరాలుఅడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా మాట్లాడుతూ ఈవీఎం (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల)ల భద్రతకు చర్యలు తీసుకోవాలని ఎన్నికలు, రెవెన్యూ తదితరశాఖల అధికారులను ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ప్రతి నెల ఈవీఎం, వీవీ ప్యాట్ గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి, సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం కలెక్టర్

- తరువాయి 2లో..

## ప్రపంచం గర్వించదగ్గ
# క్రీడాకారులుగా ఎదగాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా**
**- ఘనంగా ప్రారంభమైన 67వ జాతీయస్థాయి బాలుర లాన్ టెన్నిస్ టోర్నమెంట్**





**కాకినాడ,మేజర్‌న్యూస్ :** 67వ జాతీయస్థాయి బాలుర లాన్ టెన్నిస్ పోటీలు జిల్లా క్రీడా సాధికార సంస్థ, కాకినాడయందు శనివారం ఘనంగాప్రారంభం అయ్యాయి. ఈ పోటీలు జనవరి 20 నుంచి 24వ తేది వరకు జరుగుతాయి. ఈ పోటీలను ప్రారంభించిన కాకినాడ జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ క్రీడాకారులుగా ఎదగాలన్నారు. క్రీడా స్ఫూర్తితో క్రీడాకారులు క్రీడల్లో పాల్గొనాలని కలెక్టర్ అన్నారు. క్రీడాకారులకు గ్రౌండ్లో అన్ని వసతులు కల్పించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జాతీయ స్థాయిలో పాల్గొంటున్న ప్రతి క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన శాసనమండలి సభ్యులు కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ క్రీడలు మనిషిలోక్రీడాస్ఫూర్తిని, ఆత్మవిశ్వాసాన్ని నింపుతాయి అన్నారు. జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఆత్మస్థైర్యంతో ఎదుర్కోవడానికి క్రీడలు సహకరిస్తాయని తెలిపారు. కుడా ఛైర్మన్ రాగిరెడ్డి చంద్ర కళా దీప్తి మాట్లడుతు ప్రతి విద్యార్థీ క్రీడలపట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. ఎడిషనల్ ఎస్పీ బి.సత్యనారాయణ మాట్లాడుతూ క్రీడా స్ఫూర్తిని పాటించాలన్నారు. పాఠశాల గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఛైర్మన్ జి.భానుమూర్తిరాజు మాట్లాడుతూ జాతీయ సమైక్యతకు క్రీడలు సహకరిస్తాయని అన్నారు. ప్రాంతీయ సంయుక్త సంచాలకులు మరియు జిల్లా విద్యాశాఖాధికారిణి జి.నాగమణి మాట్లాడుతూ 24 రాష్ట్రాల నుంచి 109 మంది క్రీడాకారులు, 46 మంది కోచ్ మేనేజర్లు పాల్గొన్నారని,ఈకార్యక్రమ నిర్వహణకు 100 మంది స్థానిక అధికారులు సహకరిస్తున్నారని తెలిపారు.వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేసిన క్రీడాకారులు

- తరువాయి 2లో..





## కార్మికుల భద్రతకు
# కానరాని భరోసా

**- చట్టాలెన్ని వున్నా...ఆచరణలో కానరాని వైనం - అధికారుల అవినీతితో...గాలిలో దీపంలా కార్మికుల ప్రాణాలు**
**- ప్రమాదాలు చోటు చేసుకుంటున్నా...స్పందించని అధికార గణం**

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** పరిశ్రమలలో చోటు చేసుకుంటున్న ఘటనలలో పలువురు కార్మికులు ప్రాణాలను సైతం పోగొట్టుకుంటున్న ఘటనలు అనేకం. కార్మికుల భద్రతకు తీసుకోవాల్సిన చర్యలు తీసుకోకపోవడంతోనేఆయాఘటనలు జరుగుతున్నాయన్న విషయం బహిర్గతమవుతుండటంతో... ఆయాపరిశ్రమలనిర్వహణ విషయంలో అధికారులు ఎలా అనుమతులు ఇచ్చారన్న విషయంపై ప్రజలు విస్మయానికి గురవుతున్నారు. కేవలం లాభార్జనే ధ్యేయంగా, కార్మికుల ప్రాణాలనుఫణంగాపెట్టి సాగిస్తున్న పరిశ్రమల నిర్వహణపైసర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతూనే ఉన్నాయి.రాష్ట్రంలో కర్మాగారాలలో విధులు నిర్వహించే కార్మికుల భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టాన్ని (ఖీaషిశీతీఱవం ాాషీ 1948 మరియు అందలి Rules 1950) ఏర్పాటు చేయడంతోపాటు కార్మికులు పూర్తి స్థాయి భద్రతా వాతావణంలో విధులు నిర్వహించేలా చూసేందుకు ప్రభుత్వం

- తరువాయి 2లో..

## 22 నుంచి వికసిత్ భారత్
# సంకల్ప యాత్ర

**- కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహనా సదస్సులు**
**- కమిషనర్ నాగ నరసింహారావు వెల్లడి**



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి- సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈనెల 22 నుంచి 29 వరకు వికసిత్ భారత్ సంకల్పయాత్ర పేరిట అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు

- తరువాయి 2లో..

# ఓటర్ల జాబితాపై త్వరలో ప్రకటన

**- సబ్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్**



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** 53-రంపచోడవరం ఎస్టీ అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటర్ల జాబితా త్వరలో ప్రకటించడం జరుగుతుందని రంపచోడవరం సబ్ కలెక్టర్ యస్. ప్రశాంత్ కుమార్ తెలిపారు. రంపచోడవరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో శనివారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల సవరణ, ఓటర్ల మార్పులు చేర్పులపై సబ్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 12వ తేది నుండి19వ తేదీ వరకు ఫారం-6 కు 53, ఫారం-7కు 4, ఫారం-8కు 52 దరఖాస్తులు రావడం జరిగిందని ఆయన తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలో డోర్ నెంబర్ లేని ఓటర్ల సమస్యలు చాలావరకు పరిష్కరించడం జరిగిందని ఆయన తెలిపారు. రంపచోడవరం నియోజకవర్గంలో ఓటర్లకు అవగాహన కల్పించే విధంగాకొన్ని ఈవీఎంలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.ఓటర్లజాబితాలోడబల్ ఎంట్రీ ఉన్నవాటిపై పూర్తిస్థాయి దర్యాప్తు చేసి సంబంధిత ఓటర్లకు నోటీసులు అందజేసి డబల్ ఎంట్రీ ఉన్న ఓటును తొలగించే చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గంలో 399 ఎన్నికల పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేయడం జరుగుతుందని, అదేవిధంగా ప్రతీ పోలింగ్ బూత్ పరిధిలో ఒకబిఎల్ఓను ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే ఓటర్లకు సంబంధించిన

- తరువాయి 2లో..

# ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి




**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** చట్టాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి కె.వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మండల న్యాయసేవాధికార సంఘం ఆధ్వర్యంలో న్యాయ అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా చట్టాల్లో కూడా పలు మార్పులు సంభవిస్తున్నాయన్నారు. వాటిని అందరూ తెలుసుకోవాలనే ఇటువంటి అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. పోక్సో, గృహ హింస, వేధింపుల కేసులుపై ఆయన వివరించారు. జూనియర్ సివిల్ జడ్జి వి.నాగేశ్వరరావు నాయక్ మాట్లాడుతూ ప్రజలందరూ చట్ట నియమనిబంధనలు పాటించాలన్నారు. పలు చట్టాలపై బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పిల్లి మురళీమోహన్, వెంకటరమణ, వాడ్రేవు సాయి ప్రసాద్, సీనియర్ న్యాయవాదులు డి.పి.శాస్త్రీ, కముజుసూర్యనారాయణలుప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ న్యాయవాదులు టి.చలపతి, బండి శ్రీను, విఠల్, పాలచర్ల భరత్, కోర్టు సిబ్బంది, తహశీల్దార్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచం గర్వించదగ్గ క్రీడాకారులుగా ఎదగాలి

మొదటిపేజి తరువాయి

వరుసగా నిలబడి తమను తాము కాకినాడ జిల్లా కలెక్టర్ కు పరిచయం చేసుకోవడం జరిగింది. టీములతో మార్చ్ ఫాస్ట్ చేయించడం జరిగినది. మునిసిపల్, జిల్లా పరిషత్తు పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థినులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు వీక్షకులను అలరించాయి. తదుపరి జాతీయ పతాకాన్ని ఎగరవేసి ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో కర్రి భామారెడ్డి, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.వి.వి.ఎస్.వి. ప్రసాద్, జిల్లా క్రీడల అధికారి శ్రీనివాస కుమార్,ఉపవిద్యాశాఖాధికారులు ఆర్.జె. డేనియల్ రాజు,డి.సుభద్ర, డి.ఎస్.డి.వో. బి.శ్రీనివాస కుమార్, అరబిందో ఫార్మా ఫౌండేషన్ ప్రతినిధులు, మండల విద్యాశాఖ అధికారులు వి.పి.జి.వాణి కుమారి, సి.హెచ్. రవి, ఎల్.గణేష్ బాబు, ఏసుదాసు, శివ ప్రసాద్, ఆర్.వి. పసాద్, పి.పుల్లయ్య,ప్రధానోపాధ్యాయులు టీ.వీ.ఎస్.రంగారావు,వ్యాయామ ఉపాధ్యా యులు వి.రవిరాజు. వై.బంగారు రాజు, కె.శ్రీనివాస్, కె.నాగలింగే శ్వరరావు, పట్టాభిరామం పాల్గొన్నారు.

## జడేరులో ఉచిత వైద్య శిబిరం



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రామకృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్యశాల రాజమహేంద్రవరం వారిచే శనివారం అల్లూరి సీతారామరాజు జిల్లా గంగవరం మండలం జడేరు గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయనందజీ మహరాజ్ తెలిపారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 100 మంది రోగులకు డాక్టర్ దాసరి ఉమా మహేష్ వైద్య సేవలు అందించారు.

అవసరమైన 29 మందికి రక్త పరీక్షలు చేసినట్లు స్వామీజీ తెలిపారు. ప్రతీ నెల మూడో శనివారం జడేరు గ్రామంలో వైద్య శిబిరం జరుగుతుందని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగ పరుచుకోవాలని స్వామీజి కోరారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ దాసరి ఉమా మహేష్ రక్తపోటు, మధుమేహం వ్యాధుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలపై రోగులకు అవగాహన కల్పించారు. రామకృష్ణ మిషన్ కో-ఆర్డినేటర్ కానుమోను శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

## 6362 మంది విద్యార్థులు నవోదయ పరీక్షకు హాజరు

**పెద్దాపురం,మేజర్న్యూస్ :** పెద్దాపురం జవహర్ నవోదయ విద్యాలయలో 2024-25 విద్యా సంవత్సరానికి 6వ తరగతి ప్రవేశ పరీక్షకు శనివారం నిర్వహించిన ప్రవేశ పరీక్షకు 6362 మంది విద్యార్థులు హాజరు అయినట్లు నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో భాగంగా తెలిపారు. ఈసందర్భంగాఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో 37 సెంటర్లలో జరిగినఈప్రవేశపరీక్షకు 8506 మంది విద్యార్థులు ధరఖాస్తు చేసుకోగా, 6362 మంది మంది విద్యార్థులు హాజరైనట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

## అఖిలభారత రైతు కూలీ సంఘం

## 10వ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**చింతూరు,మేజర్న్యూస్:** ఈనెల 28వ తేదీ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా10వ అఖిల భారత రైతు కూలి సంఘం (ఏఐకేఎం ఎస్) మహాసభను జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి కుంజా దూలయ్య ఒక ప్రకటనలో తెలిపారు. దున్నేవానికే భూమి కావాలని కొండపోడు సేద్యం ఆదివాసి ప్రజల జన్మహక్కు అని రైతు కూలీలు తదితర పీడిత ప్రజల కోసం ఉద్యమాలు చేస్తున్న ఉమ్మడి గోదావరి జిల్లా అఖిలభారత రైతు కూలీ సంఘం 10వ మహాసభలను రాజానగరంలోపి కాండ్రేగుల జోగి జగన్నాధరావు బహదూర్ వారి అన్నదాన సత్రంలో జరపబోతున్నదని తెలిపారు. ఈ సభకు ప్రజాస్వామికవాదులు, ఉద్యమ అభిమానులు, వ్యాపార వర్గాలు అన్ని విధాలుగా సహకారాలందించి విజయవంతం చేయటానికి తోడ్పడాలని కోరారు.

## కార్మికుల భద్రతకు కానరాని భరోసా

మొదటిపేజి తరువాయి

ఓశాఖనుఏర్పాటు చేసి దానిలో అనుభవజ్ఞులైన వారిని ఉద్యోగులుగా నియమించి, నెల నెలా కోట్లాది రూపాయలు ఉద్యోగుల జీతాల రూపంలో మరియు వారి కార్యాలయ ఖర్చుల నిమిత్తం ఖర్చు చేస్తున్నా...కర్మాగారాలలోవిధులునిర్వహిస్తున్న కార్మికులభద్రత మాత్రం నేటికీ అంతంత మాత్రంగానే ఉంటోందన్న విమర్శలు వినవస్తున్నాయి. కాకినాడ జిల్లాలో ఓపరిశ్రమలో పరిశ్రమ యాజమాన్యం వారు కార్మికులను ఎత్తయిన ప్రాంతంలో ఏవిధమైన వ్యక్తిగత భద్రతా పరికరాలు సమకూర్చకుండా వారితో పనులు చేయిస్తున్న దృశ్యాలు రాష్ట్రమంతటా హల్చల్ చేస్తున్నాయి. నిజానికి కర్మాగార ఆవరణలో ఏదయినా ఎత్తయిన ప్రాంతంలో కార్మికులు విధులు నిర్వహించాలంటే కర్మాగార చట్టం 1948 నందలి సెక్షన్ 41 మరియు అందలి రూల్ 61-జు ప్రకారం విధులు నిర్వహించే కార్మికునికి లేదా కార్మికులకు తప్పనిసరిగా వ్యక్తిగత భద్రతా పరికరాలు ఇవ్వాలి. అటువంటి విధులకు సంబంధించి కర్మాగార తనిఖీ అధికారి కార్యాలయం నుండి ముందస్తు అనుమతులు తీసుకున్న తరువాతే పనులు ప్రారంభించాలి అని కర్మాగార చట్టం చెపుతుంది. ఈ జిల్లాలో కర్మాగార చట్టం 1948 మరియు అందలి రూల్స్, 1950 నందు పొందు పరచిన ఏ అంశం కూడా అమలు కావడం లేదని, సంబంధిత కర్మాగార యాజమాన్యం వారు తనిఖీ అధికారులతో ముందుగానే లాలూచీ పడి కర్మాగార యాజమాన్యం వారి కర్మాగారంలో భద్రత మొత్తం గాలికి వదిలేసి కార్మికుల ప్రాణాలతో చెలగాటలాడుతున్నారని అనేక సంఘాలు ధర్నాలు, నిరసనలు చేస్తున్నా, కార్మికులకు భద్రత అందించుటలో అధికారులలో చలనం మాత్రం రావడం లేదు. దానికి చక్కని ఉదాహరణ అంబటి సుబ్బన్న ఆయిల్స్. అంబటి సుబ్బన్న ఆయిల్ పరిశ్రమ ఏర్పాటు చేసి అనధికారంగా నడుస్తున్నట్టు అధికారులకు తెలిసినా వారు చూసి చూడనట్టు వదిలేయడం వలనే 7 మంది కార్మికుల ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. ఇది ముమ్మాటికీ అధికారుల నిర్లక్ష్యమే అని స్వయంగా మృతుల బంధువులే ఆరోపించారు. ఈ మధ్య కాలంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలో ఓ అధికారి అనధికారంగా ఒక పరిశ్రమకు వెళ్లి లక్షల్లో డిమాండ్ చేసినట్టు అనేక వార్తలు హల్చల్ చేసాయి. భాధ్యత కలిగిన అధికారులు ఇట్టి రీతిగా వ్యవహరించడం వలననే కర్మాగారాలలో భద్రత కోసం ఎంతో పటిష్టంగా రూపకల్పన చేసిన చట్టాలు నేడు అమలు జరగక అదే కర్మాగారాలు నేడు కార్మికుల శవాగారాలుగా మారుతున్నాయి అని అనేక మంది బహిరంగంగా చర్చించుకుంటున్నారు.

## ఈవీఎం, వీవీప్యాట్ గోదాము భద్రతకు చర్యలు

మొదటిపేజి తరువాయి

కార్యాలయంలో జిల్లాకు చెందిన ఏపీక్ కార్డులు పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. ఎన్నిక అధికారులు ఏపీక్ కార్డులు పంపిణీ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి పెట్టి సకాలంలో నూరుశాతం కార్డుల పంపిణీపూర్తిచేయాలనికలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ఎం.జగన్నాథం, ఇతర ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 22 నుంచి వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

మొదటిపేజి తరువాయి

కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ సి.హెచ్.నాగ నరసింహారావుచెప్పారు. కార్యక్రమ నిర్వహణపై శనివారం నగరపాలక సంస్థ కార్యాలయంలో వివిధ విభాగాతిపతులు, ప్రత్యేక అధికారులతో కమిషనర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 22వ తేదీనస్థానిక వివేకానంద పార్క్ ఆవరణలోనిరాగిరెడ్డికళాక్షేత్రంలోప్రారంభ కార్యక్రమం జరుగుతుందన్నారు. అనం తరం కాకినాడలోని 14వేర్వేరు ప్రాంతాల్లో29వతేదీవరకు కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. వికసిత్ భారత సంకల్పయాత్రను పర్యవేక్షించేం దుకు కేంద్ర ప్రభుత్వ సీనియర్ అధికారి పీయూష్ కుమార్ విచ్చేస్తున్నారన్నారు. సీఎం స్వనిధి, ఉజ్వల యోజన, ముద్ర, ఆయుష్మాన్ భారత్, పిఎం ఆవాస్ యోజన, స్వచ్ఛభారత్ అభియాన్, వంటి సుమారు 15 పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తారన్నారు. ఆయా కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించి సమగ్ర సమాచారాన్ని సిద్ధం చేసి ఉంచాలని, ఆ మేరకు ఆయా శాఖల అధికారులకు సమాచారం అందించాలని కమిషనర్ ఆదేశించారు. ఆయన పర్యవేక్షణలో ఆయా డివిజన్లకు చెందిన ప్రత్యేక అధికారులు, ఇతర ఇతర శాఖలు సమన్వయం చేసుకొని కార్యక్రమాన్ని సక్సెస్ చేసేలా పటిష్ట ప్రణాళికతో ముందుకు వెళ్లాలని కమిషనర్ నాగ నరసింహారావుఆదేశించారు. సమావేశంలో ఎస్ఈపి.సత్య కుమారి, నగరపాలక సంస్థ కార్యదర్శి ఎం.ఏసుబాబు, డిప్యూటీ కమిషనర్ కోన శ్రీనివాస్, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీ చరణ్, డిసిపి హరిదాసు, ఏసీపి నాగశాస్త్రులు,స్మార్ట్ సిటీ ఎస్ఈ పి.వెంకటరావు, మేనేజర్ కర్రి సత్యనారాయణ, ఈఈమాధవి,టిపిఆర్ఓ మానే కృష్ణమోహన్, ఉద్యాన సహాయసంచాలకులుటీవీశిరిల్,ఏవోశిరీష్, సిటీమిషన్ మేనేజర్డేగలవెంకటరాజు,సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాపై త్వరలో ప్రకటన

మొదటిపేజి తరువాయి

మార్పులు, చేర్పులు, చనిపోయిన ఓటర్లను తొలగించడం బిఎల్ఓలు ఎప్పటికప్పుడు పరిశీలిస్తారన్నారు. ఓటర్లకు సంబంధించిన మార్పులు, చేర్పులు, చనిపోయిన ఓటర్లు తొలగించడంలో ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయాలని, వివిధ రాజకీయ పార్టీలకు సంబంధించిన ప్రతినిధులకు ఆయన తెలియజేయడం జరిగింది. కాగా ఎన్నికల సంఘం నుండి కొత్త విధివిధానాలు ఏమైనా వస్తే రాజకీయ పార్టీ ప్రతినిధులకు తెలియజేయడం జరుగుతుందన్నారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎలక్షన్ కమిషన్ నియమ నిబంధనలు ప్రకారం పనిచేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో వివిధ పార్టీల నాయకులు చుక్కా సంతోష్ కుమార్, పి.శ్రీనివాసరావు, చోళ్ల బొజ్జిరెడ్డి, యం.వాణిశ్రీ, పి.కృష్ణారెడ్డి, తాహసిల్దార్ పి.వి.జె. కుమార్, డిప్యూటీ తాసిల్దార్ యం.వి.వి. సత్యనారాయణ, ఎన్నికల సిబ్బంది డి.ఇందిరా బాయి, టి.లక్ష్మణ్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# శృంగార వల్లభ స్వామి దర్శనానికి పోటెత్తిన భక్తులు



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, తిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామిని శనివారం వేలాది సంఖ్యలో భక్తులు దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఇఓ మరియు జిల్లా దేవదాయ శాఖ అధికారి పులి నారాయణమూర్తి, దేవస్థాన ఛైర్మన్ కర్రి జగదీష్లు మాట్లాడుతూ ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ.2,20,440/-, అన్నదాన విరాళాల ద్వారా రూ.79,294/-లు, కేశఖండన ద్వారా రూ.6,560/- వెరశి రూ.3,06,294/-లు స్వామి వారికి ఆదాయం రావడం జరిగిందని తెలిపారు. స్వామివారికి పుష్పాలరంకరణ చేశారు. అలాగే దేవస్థానం తరపున ఉదయం పులిహొర ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారి ప్రసాదం స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో వేదపండితులు పెద్దింటి నారాయణాచార్యులు, పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి గోపాలాచార్యులు, ఎంపిటిసి కుంచె బుచ్చిరాజు, దేవస్థాన కమిటి సభ్యులు, ఆలయ సిబ్బంది కృష్ణ, మోహనరావు, సత్యనారాయణ, ఇతర స్వచ్ఛంద సేవకులు, వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్వాడీలు రాస్తారోకో



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** అంగన్వాడీలు ఆందోళనకు మద్దతుగా సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం రాస్తారోకో నిర్వహించారు. అంగన్వాడీల నిరాహార దీక్షలకు మద్దతుగా సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా రంపచోడవరం అంబేద్కర్ సెంటర్లో అంగన్వాడీలు రాస్తారోకో నిర్వహించారు. అంగన్వాడీలు 45రోజులుగా సుదీర్ఘ పోరాటం చేస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని, లేనిపక్షంలో అన్ని ప్రజాసంఘాలతో కలిపి పెద్ద ఎత్తున పోరాటం చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలోఆశావర్కర్స్ యూనియన్, మిడ్‌డేమిల్ యూనియన్,వి.వో.ఎల యూనియన్ కార్మికులు పాల్గొన్నారు.

**జగన్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు..**అంగన్‌వాడీల సమస్యలు పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే గత ప్రభుత్వాలకు పట్టిన గతే జగన్ ప్రభుత్వానికి పడుతుందని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పి వెంకట్, జిల్లా ఉపాధ్యక్షులు పి రామరాజు, కె.శాంతిరాజు, అంగన్వాడీ యూనియన్ జిల్లా నాయకులు బి.నిర్మల, కె.రాణి, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు హెచ్చరించారు. రంపచోడవరం తాహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన శిబిరంలో రిలే నిరహారదీక్ష చేస్తున్న అంగన్‌వాడీలకు సీఐటీయూ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెలా 15 రోజులుగా అంగన్‌వాడీలు శాంతియుతంగా ఆందోళనలు సాగుతున్నా కళ్లుండి చూడలేని స్థితిలో జగన్ ప్రభుత్వం ఉందని విమర్శించారు. యూనియన్ ప్రతినిధులను చర్చలకు పిలుస్తున్న మంత్రుల బృందం అంగన్‌వాడీలకు ఇస్తున్న వేతనాలపై అసత్యాలు చెబుతున్నారని మండిపడ్డారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇవ్వని విధంగా జీతాలను ఇస్తున్నామని వాస్తవాలు వక్రీకరించేలా ప్రభుత్వం ప్రకటనలు చేస్తుందన్నారు.అంగన్‌వాడీల డిమాండ్లలో 8 డిమాండ్లు నెరవేర్చినట్లు మీడియాకు మంత్రి బొత్స సత్యనారాయణ అవాస్తవాలు చెప్పడం సరికాదన్నారు. అంగన్వాడీ యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఇప్పటివరకు అంగన్వాడీల సమ్మె శాంతియుతంగా సాగిందని, ఇకపై అంగన్‌వాడీల సత్తా ఏంటో జగన్ రెడ్డి ప్రభుత్వానికి చూపిస్తామని హెచ్చరించారు. ఇప్పటి వరకూ ఎంతో సహనంతో ఉద్యమాన్ని చేశామని, ఇకపై జరిగే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యతవహించాల్సిఉంటుందని హెచ్చరించా రు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ, అంగన్వాడీ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## మండల స్థాయి క్రికెట్‌లో పనసపాడు విజయం



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** ఆడుదాం ఆంధ్ర క్రీడల్లో భాగంగా సామర్లకోట మండల స్థాయిలో క్రికెట్ పోటీలు విజేతగా పనసపాడు టీం విజయం సాధించింది. ఈ మేరకు విజేతలకు బహుమతి ప్రధాన కార్యక్రమం శనివారం సాయంత్రం ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు చేతుల మీదుగా చేపట్టారు. సామర్లకోట మండలం గోంచాల - అచ్చంపేట గ్రామాల మధ్య గల గ్రౌండ్స్ లో నిర్వహించిన మండల స్థాయి క్రికెట్ పోటీల్లో పనసపాడు సచివాలయం 1టీమ్ మాధవ పట్నం టీంపై విజయం సాధించినట్లు ఎంపీడీవోడి శ్రీలలిత, ఎంఈఓవై శివరామకృష్ణయ్య, పి.పుల్లయ్యలు చెప్పారు.

ఈ సందర్భంగా ఎంపీపీ సత్తిబాబు మాట్లాడుతూ జిల్లాస్థాయిలోనూ సామర్లకోట మండల టీము అత్యంత ప్రతిభను కనబరిచి మండలానికి గుర్తింపు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఈ నెల 31న జెఎన్టీయుకె 10వ స్నాతకోత్సవం

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** జెఎన్‌టియుకె కాకినాడ విశ్వవిద్యాలయ పదవ స్నాతకోత్సవం ఈనెల 31వ తేదీ బుధవారం నిర్వహించనున్నట్లు ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు తెలిపారు. స్నాతకోత్సవ ఏర్పాట్లకు సంబంధించి ఉపకులపతి ప్రొ.జి.వి.ఆర్.ప్రసాదరాజు శనివారం ఉదయం విసి కాన్ఫరెన్స్ హాలులో డైరెక్టర్‌లు, స్పెషల్ ఆఫీసర్‌లు మరియు సాయంత్రం సెనేట్ హాలు నందు టీచింగ్ & నాన్ టీచింగ్ సిబ్బంది, అవుట్‌సోర్సింగ్ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు మాట్లాడుతూ జెఎన్‌టియుకె పదవ స్నాతకోత్సవాన్ని విజయవంతం చేసేందుకు యూనివర్శిటీ అధికారులు, టీచింగ్ మరియు నాన్ టీచింగ్ సిబ్బంది అందరు తమ వంతు సహకారం అందించాలన్నారు. రాష్ట్రంలో జెఎన్‌టియుకె యూనివర్శిటీకి ఉన్న మంచి పేరును ఈ స్నాతకోత్సవాన్ని విజయవంతం చేయడం ద్వారా మరింత ఇనుమడింప జేయాలన్నారు. ఈ స్నాతకోత్సవానికి కులపతి మరియు రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ పాల్గొంటారని, మాజీ నేవీ రియర్ అడ్మిరల్ ఎస్.వెంకట శేషాచారి ముఖ్యఅతిథిగా విచ్చేసి స్నాతకోత్సవ ఉపన్యాసం ఇస్తారన్నారు. ప్రత్యేక అతిథిగా రాష్ట్ర విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ వేదికనలంకరిస్తారని, ఈ సందర్భంగా ముఖ్యఅతిథి చేతుల మీదుగా జెఎన్‌టియుకె తరపున గౌరవ డాక్టరేట్‌ను టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) టెక్నాలజీ, సాఫ్ట్‌వేర్ & సర్వీసెస్ ప్రెసిడెంట్ వి.రాజన్నకి ప్రధానం చేయడం జరుగుతుందన్నారు.

పిహెచ్‌డి అవార్డు గ్రహీతలకు, గోల్డ్ మెడల్స్ సాధించిన విద్యార్థులకు, బీటెక్, బీ ఫార్మశీ, ఎంటెక్, ఎంబిఏ, ఎంసిఏ, ఎం.ఫార్మశీ, బిబిఎ మరియు ఫార్మా-డి కోర్సుల విద్యార్థులకు ముఖ్యఅతిథి సమక్షంలో డిగ్రీలు ప్రధానం చేయడం జరుగుతుందన్నారు.ఈ స్నాతకోత్సవ వేడుకలకు అతిథులు, మాజీ ఉపకులపతులు, పాలక మండలి సభ్యులు, రాష్ట్ర ఉన్నత విద్యామండలి అధికారులు, ఉన్నత విద్యా శాఖాధికారులు, జిల్లా అధికారులు, విద్యావేత్తలు, జెఎన్‌టియుకె టీచింగ్ & నాన్ టీచింగ్ స్టాఫ్, పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులకు ఆహ్వానం పలుకుతున్నట్లు ఉపకులపతి తెలిపారు.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొ.ఎల్.సుమలత, డైరెక్టర్‌లు, స్పెషల్ ఆఫీసర్‌లు, యుసిఇకె ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్స్, విభాగాధిపతులు, టీచింగ్ & నాన్ టీచింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిత్తడి నేలల సంరక్షణపై 22న చిత్రలేఖన పోటీలు

**- ఆర్జేడీ, డీఈవో జీ నాగమణి**



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** చిత్తడి నేల సంరక్షణపై అవగాహన కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కోర్, పాఠశాల విద్యాశాఖ మరియు అటవీశాఖ ఆధ్వర్యంలో ఈనెల 22వ తేదీన చిత్రలేఖన పోటీలు నిర్వహించడం జరుగుతుందని ప్రాంతీయ సంయుక్త సంచాలకులు మరియు జిల్లా విద్యాశాఖాధికారిణి జి.నాగమణి తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారిణి మరియు ప్రాంతీయ సంయుక్త సంచాలకులు జి.నాగమణి శనివారం కాకినాడ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆవరణలో గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిత్తడి నేలపై అవగాహన కల్పించడానికి విద్యార్థులకు చేతలేఖన పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో అన్ని యాజమన్య పాఠశాలలలో చదువుతున్న 6 నుండి 10వ తరగతి చదువుచున్న విద్యార్థులు ఈ చిత్రలేఖన పోటీలో పాల్గొనవచ్చని ఆమె తెలిపారు.

నేషనల్ గ్రీన్ కోర్ జిల్లా సమన్వయకర్త కె.వి.కె.మహేశ్వరరావు మాట్లాడుతూ గాంధీనగర్ శాఖా గ్రంధాలయంలో (వివేకానంద పార్కు నందు గల) 22వ తేదీ ఉదయం 9.30 నిమిషాల నుండి నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఉప విద్యాశాఖాధికారి జే.డేనియల్‌రాజు,పిఠాపురంఉప విద్యా శాఖాధికారిణి దాట్లసుభద్ర,మండల విద్యాశాఖాధికారులు సి.హెచ్.రవి, పి.పుల్లయ్య, నేషనల్ గ్రీన్ కోర్ ప్రాంతీయ సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## కాకినాడ నగర పాలక సంస్థ

ఆర్.ఒ.సి. నెం: 7599/2023 - జి-1 ది. 20.01.2024

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలో ఈ దిగువ తెలిపిన మాస్టర్ ప్లాను రోడ్డు అయిన జగన్నాథపురం నందు భవిష్యత్తులో అభివృద్ధి చేయవలసిన రోడ్లు నిమిత్తము ప్రైవేటు వ్యక్తులకు సంబంధించిన స్థలములు అవసరమై యున్నందున ఆయా వ్యక్తులు ముందుకు వచ్చి పై తెలిపిన రోడ్లు విస్తరణలో పోవుచున్న స్థలములను నగరపాలక సంస్థకి స్వాధీనపరచుటకు తద్వారా వారికి ప్రత్యామ్నాయంగా నష్టపరిహారమునకు బదులుగా Transferable Development Right Certificate (TDRC) నకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకొని యున్నారు.

ఇందు పై ప్రస్తుతము అమలులో ఉన్న ప్రభుత్వ ఉత్తర్వులు G.O.Ms.No.119 MA&UD, Dept Dt.28-03-2017 మరియు తదుపరి ఉత్తర్వులు G.O.Ms.No.180, MA&UD, Dept Dt.01-10-2020 అనుసరించి రోడ్డు విస్తరణకు కావలసిన స్థలమును స్వాధీన పరుచుకుని Transferable Development Right Certificate (TDRC) జారీ చేయుటకు అవకాశము కల్పించబడింది. మరియు సదరు Transferable Development Right Certificate జారీ చేయుటకు ప్రభుత్వము వారు మెమో. నెం.2250050/M2/2023, MA&UD, Dept Dt.30-10-2023 నందు TDR పరిశీలన కమిటీని నియమించియున్నారు. అందు పై సదరు కమిటీ ది.10-11-2023వ తేదీన సమావేశమై సదరు దరఖాస్తులను సవివరముగా పరిశీలించి ఈ క్రింది తెలుపబడిన దరఖాస్తుదారులకు Transferable Development Right Certificate జారీ చేయుటకు ఆమోదించియున్నారు.

| S.No. | Name of the Applicant | Location of the site Affected | Survey Number | Extent Affected in Road Widening as Per Master Plan / Area Development Plan in Sq.m. | Master Plan Road / Area Development Plan Road / Connecting Road | Application Number/ date | Urban/ Rural | Remarks |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | Mohammed Dilshad Begum | 45-7-33/1, Jaganaickpur | 294, 295 & 331/ 7PA RT | 49.97 | Master Plan Road | 3996 Dt.16/ 12/ 2023 | Urban | |
| 2 | 1) Shaik Ahmmed Baba, 2) Shaik Bibi Asma, | 45-7-33/1, Jaganaickpur | 294, 295 & 331/ 7PA RT | 56.8 | Master Plan Road | 3995 Dt.16/ 12/ 2023 | Urban | |

పైన తెలిపిన దరఖాస్తుల విషయమై ఎవరికైనా అభ్యంతరములు ఉన్నయెడల ఈ ప్రకటన తేదీ నుండి 15 రోజులలోగా ఈ క్రింది సంతకముదారునకు లిఖితపూర్వకముగా తెలుపవలసినదిగా కోరడమైనది.

కమిషనరు,
కాకినాడ నగరపాలక సంస్థ

# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 22వ తేదీన సెలవు దినంగా ప్రకటించాలి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఈనెల 22న అయోధ్యలో రామ మందిర పునర్నిర్మాణం, రామ్ లాలా విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాలతో కోట్లాదిమంది హిందువుల కన్న కలల సహకారం అవుతున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 22వ తేదీన ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలతో సహా పాఠశాలలకు సెలవుదినంగా ప్రకటించాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి యార్లగడ్డ రామకుమార్, మీడియా ప్యానలిస్ట్ దువ్వూరి సుబ్రహ్మణ్యం రాష్ట్ర ముఖ్యమంత్రికి విజ్ఞప్తితో కూడిన వినతి పత్రాన్ని మెయిల్ చేశారు. స్థానిక గాంధీనగర్‌లో బిజెపి కార్యకర్త గుబ్బల రాంబాబు గృహంలో ఏర్పాటు చేసిన పత్రికా మిత్రుల సమావేశంలో ఈ కాపీలను విడుదల చేశారు.

బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఇప్పటికే ఈమేరకు విజ్ఞప్తి చేశారని అయినా ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడం దురదృష్టకరమన్నారు. సుమారు 500 సంవత్సరాల క్రితం చరిత్రలో జరిగిన తప్పిదాలను సవరించే ప్రక్రియ ఈ రామ మందిరం పునర్నిర్మాణం అని, దేశంలోని అన్ని వర్గాలు ఈ కార్యక్రమాన్ని తిలకించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం జనవరి 22, 2024 సెలవు దినంగా ప్రకటించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఉత్తర ప్రదేశ్, హర్యానా, రాజస్థాన్, గోవా, త్రిపుర, ఛత్తీస్గఢ్, ఒరిస్సా, మహారాష్ట్ర వంటి అనేక రాష్ట్రాలు 22వ తేదీన సెలవుదినంగా ప్రకటించిందని, కేంద్ర ప్రభుత్వం సైతం హాఫ్ డే ని సెలవుగా ప్రకటించిందని, ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తక్షణం ప్రజాభీష్టం మేరకు కార్యక్రమాన్ని తిలకించే విధంగా 22వ తేదీన సెలవు ప్రకటించాలని బిజెపి నేతలు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా రాష్ట్రంలో "డ్రై డే"గా ప్రకటించి లిక్కర్ షాపులను బార్లను బంద్ చేయాలని వారు డిమాండ్ చేశారు.

# ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలి

**– కమిషనర్ నాగ నరసింహారావు ఆకాంక్ష**
**– ఆడుదాం ఆంధ్ర జట్లకు కిట్ల పంపిణీ**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రతిభ కలిగిన క్రీడాకారులను అన్ని విధాలా ప్రోత్సహించాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర పేరిట వివిధ క్రీడా పోటీలను నిర్వహిస్తోందని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ సి. హెచ్. నాగ నరసింహారావు పేర్కొన్నారు. స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో శనివారం ఆడుదాం ఆంధ్ర పోటీలలో మండల స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ నాగ నరసింహారావు మాట్లాడుతూ క్రికెట్, బ్యాడ్మింటన్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో పోటీలను తొలుత సచివాలయ పరిధిలో నిర్వహించి అక్కడ ప్రతిభ చూపినవారిని నాలుగు మండలాలుగా విభజించి తుది పోటీలకు ఎంపిక చేశామన్నారు. నాలుగు మండలాల నుంచి 40 టీంలను ఎంపిక చేసి నియోజకవర్గస్థాయిలో పోటీలు నిర్వహిస్తామన్నారు. ఈ టీంలకు ఆయా క్రీడలకు సంబంధించిన కిట్లను పంపిణీ చేస్తున్నామన్నారు. ఎంపికైన క్రీడాకారులు మరింత ప్రతిభ కనబరిచి పోటీల్లో రాణించి ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలని కమిషనర్ నాగ నరసింహారావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కార్యదర్శి ఎం.ఏసుబాబు, డిప్యూటీ కమిషనర్ కోన శ్రీనివాస్, మేనేజర్ కర్రి సత్యనారాయణ, టీపిఆర్ఓ మానే కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# అతి మధురం అన్ని రోగ సమస్యలకు అమృతం



**– ఔషధ మొక్కల అవగాహన శిక్షణ సదస్సులో జమాల్ ఖాన్**

**చింతూరు మేజర్ న్యూస్ :**తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్ జిల్లా హనుమకొండలో చింతగట్టు గ్రామంలో మహర్షి గోశాల వద్ద ఏర్పాటుచేసిన ఒక్కరోజు ఔషధ మొక్కల పండుగ శిక్షణ కార్యక్రమం ఎస్సార్ఎం ఫౌండేషన్ సహకారంతో మహర్షి గోశాల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పారంపర్య వైద్య తెలంగాణ రాష్ట్ర సంఘం తరపున అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం నిమ్మలగూడెం ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ ను ఆహ్వానించడం జరిగింది. ఔషధ మొక్కల పండుగ ఒక్కరోజు శిక్షణలో భాగంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి పారంపర్య వైద్యులు తరలివచ్చారు. ఈ సందర్భంగా జమాల్ ఖాన్ వైద్యులను ఉద్దేశించి మాట్లాడుతూ నేడు విచ్చలవిడిగా ఇంగ్లీషు మందులను వాడటంతో రోగాలు తాత్కాలికంగా నయం అయినా కానీ మందుల దుష్పరిణామాలు లోనవుతున్నారన్నారు. వనమూలికా వైద్యంలో శాస్త్రీయత లేకుండా ఇష్టం వచ్చినట్లు మూలికలను వాడకూడదని అలా వాడితే వ్యాధి నయం కాకుండా వేరే విధంగా వికటించే ప్రమాదం ఉందన్నారు. అతిమధురం అనే మౌలిక అన్ని రకాల మూలిక వైద్యంలో మిశ్రమించి వాడితే అమృతంల పనిచేస్తుందన్నారు. జలుబు దగ్గు వంటి నొప్పులు, తలనొప్పి కడుపునొప్పి వంటి చిన్న సమస్యలకు మన పూర్వీకులు వంటింట్లో వాడే దినుసులు ద్వారానే తగ్గించుకున్నారని తెలిపారు. అనంతరం జమాల్ ఖాన్‌ను శాలువాతో గౌరవ సన్మానం చేసి జ్ఞాపికను అందజేశారు.

కార్యక్రమానికి అతిథులుగా వరంగల్ అటవీశాఖ ఉన్నతాధికారి డీఎఫ్ఓ. ఎస్.సుజాత.. రీజనల్ అగ్రికల్చర్ రీసెర్చ్ అసోసియేట్ డైరెక్టర్ ఆర్. ఉమా రెడ్డి, ఉద్యానవన అధికారి, పారంపర్య వైద్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సజ్జల రమేష్, కార్యదర్శులు మరియు వనమూలిక వైద్యులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీలు రాస్తారోకో - ఐసిడిఎస్ కార్యాలయం ముట్టడి



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** ఏపి అంగన్‌వాడీ వర్కర్స్ & హెల్పర్స్‌యూనియన్(సిఐటియు) ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవధిక సమ్మె శనివారానికి 40వ రోజుకు చేరుకుంది. స్థానిక మున్సిపల్ సెంటర్‌లో సమ్మె శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మున్సిపల్ సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించి, అనంతరం ఐసిడిఎస్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు క్రాంతికుమార్‌మాట్లాడుతూరాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీల సమ్మె చాలా ఉధృతంగా కొనసాగుతుందని, తక్షణం అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి సిఐటియు నాయకులు గడిగట్ల సత్తిబాబు, మాగాపు నాగు, రేలంగి వెంకట్రావు, పెంటయ్య, నీలపాల సూరిబాబు, సిరపురపు శ్రీనివాస్, రొంగల వీర్రాజు, డి.సత్యనారాయణలు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో టి.ఎల్.పద్మ, సావిత్రి, స్నేహ, కాలె దేవి, నెర్రూహా కుమారి, చంటమ్మ, నాగమణి, లోవతల్లి, వసంతలక్ష్మీ, తులసి, వరలక్ష్మీ, అంగన్‌వాడీ వర్కర్లు, ఆయాలు పాల్గొన్నారు.

## గోరింటలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ విధానంపై అవగాహన



**పెద్దాపురం రూరల్,మేజర్ న్యూస్ :** ఎన్నికలలో ఉపయోగించే ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఇవిఎం)ల ద్వారా ఓటు వేసే విధానంపై ఎలక్షన్ కమీషన్ ఆదేశాల మేరకు శనివారం పెద్దాపురం మండలం గోరింట గ్రామంలో సచివాలయం వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటు వేసే విధానాన్ని ఇవిఎం డిమానిస్ట్రేషన్ ఆఫీసర్ సేవమహేష్‌బాబు ప్రజలకుఓటింగ్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలోహెడ్‌కానిస్టేబుల్ ఎస్.కె. మౌలానా, వీఆర్వో ఖండవిల్లి బాబూరావు, సచివాలయ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదం

– చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్లు



పెద్దాపురం, మేజర్ న్యూస్ : క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసానికి ఎంతో దోహద పడతాయని, పెద్దా పురం మున్సిపల్ చైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్‌చైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్‌లు తెలిపారు. శనివారం పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ కమీషనర్ జె.సురేంద్ర ఆధ్వర్యంలో సచివాలయ స్థాయిలో ఆడుదాం ఆంధ్రాలో గెలుపొందిన క్రీడాకా రులకు కిట్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధులుగాచైర్‌పర్సన్, వైస్‌చైర్మన్‌లు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మో హన్‌రెడ్డి ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం చేపట్టి వార్డు స్థాయిలో క్రీడాకారులను గుర్తించి, వారిలో క్రీడా ప్రతిభను వెలికితీ సేందుకు ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం చేపట్టడం జరిగిందని వారు తెలిపారు. కమీషనర్ జె.సురేంద్ర తెలుపుతూ సచివాలయ స్థాయిలో గెలుపొందిన విజేతలు త్వరలో నియోజకవర్గ స్థాయిలో నిర్వహించే ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో పాల్గొననున్నా రని ఆయన తెలి పారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలరు విడదాసరి రాజా,పలువురు కౌన్సిలర్లు,మున్సిపల్ డిఇఆదినారాయణ, మున్సిపల్ మేనేజర్ యు.జ్యోతిరాణి, ఆర్వోచంద్రశేఖరం, ఆంజనేయులు, తాతాజీ, మున్సి పల్ సిబ్బంది, క్రీడాకారులు, సచివాలయ సిబ్బంది,పాల్గొన్నారు. అనంతరం చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్‌ల చేతుల మీదుగా కిట్లు పంపిణీ చేశారు.

## పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల నిషేధ చట్టంపై న్యాయ విజ్ఞాన సదస్సు




**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** సుప్రీం కోర్టు వారి ఆదేశానుసారం శనివారం తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ కె. ప్రత్యూష కుమారి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నందు మరియు లింగంపేట ప్రాంతంలో "పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల నిషేధ చట్టం, 2013" పై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.

ఈ సందర్భంగా న్యాయమూర్తి కె . ప్రత్యూష కుమారి మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులు – "సమానత్వ హక్కు", "జీవించే హక్కు మరియు వ్యక్తిగత స్వేచ్ఛ" గురించి వివరించారు. పని ప్రదేశాలలో స్త్రీల పై జరుగుతున్న వేధింపులు మరియు వారి పట్ల వివక్ష మహిళల హక్కులకు భంగం కలిగించడమే అని తెలియజేశారు. మహిళలకు పని ప్రదేశాలలో భద్రత కల్పించేదుకు "పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల నిషేధ చట్టం, 2013" అమలు లోకి వచ్చిందని, ఈ చట్టం ప్రకారం ఎలాంటి చర్యలు లైంగిక వేధింపులుగా పరిగణించ బడతాయి, అలాంటి చర్యలకు పాల్పడిన వారికి ఎలాంటి శిక్షలు విధించ బడతాయని వివరించారు. మహిళల భద్రత కోసం గౌరవ సుప్రీం కోర్టు వారు "విశాఖ వర్సెస్ రాజస్థాన్ రాష్ట్రం మరియు ఇతరులు" అనే కేసు నందు చారిత్రక తీర్పు ద్వారా చేసిన నిర్దేశాల గురించి తెలిపారు. ప్రతీ ప్రభుత్వ మరియు ప్రైవేట్ సంస్థ "అంతర్గత ఫిర్యాదుల కమిటీ" తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, ఆ కమిటీలో ఛైర్మన్, కనీసం ఇద్దరు సభ్యులు, మహిళల కోసం పని చేస్తున్న ఒక ఎన్జీఓ నుండి సభ్యులు ఉంటారని, సభ్యత్వంలో 50 శాతం తప్పనిసరిగా మహిళలు ఉండాలని అన్నారు. మహిళలకు భద్రత కలిగిన పనిప్రదేశాలు సమకూర్చే బాధ్యత ఆ సంస్థ పైన ఉంటుందని అన్నారు. అలాగే ప్రతీ జిల్లాలో "స్థానిక ఫిర్యాదుల కమిటీ" ఉంటుందని తెలిపారు. పని చేస్తున్న సంస్థలో అంతర్గత ఫిర్యాదుల కమిటీ లేని పక్షంలో స్థానిక ఫిర్యాదుల కమిటీ నందు ఫిర్యాదు చేయాలని వివరించారు. పని చేసే మహిళలకు పని ప్రదేశాలలో, సహఉద్యోగుల వల్ల లేదా అధికారుల వల్ల వేదింపులు ఎదురైతే ఈ కమిటీలలో ఫిర్యాదులు చేయాలని వివరించారు. మహిళల హక్కుల పరిరక్షణ కోసం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ పని చేస్తుందని, మహిళలకు ఉచిత న్యాయ సేవలు మరియు ఉచిత న్యాయ సలహాలు అందిస్తుందని తెలిపారు. వివిధ సంస్థల్లో పని చేస్తున్న మహిళలు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో జై అంబేద్కర్

**-జై జగన్మోహన్ రెడ్డి నినాదంతో.**
**-వై.సి.పి.మండల అధ్యక్షులు మాదిరెడ్డి సత్తిబాబు**

**వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో జై అంబేద్కర్,జై జగన్ నినాదాలు చేయడంతో రాష్ట్రంలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కిందని రాష్ట్ర చరిత్రలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టారని వై.సి.పి.మండల అధ్యక్షులు మాదిరెడ్డి సత్తిబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. శనివారం ఆయన స్వగృహంలో మాట్లాడుతూ ఈ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుతో రాష్ట్ర చరిత్రలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిరస్థాయిగా నిలిచి పోతారని ఆయన అన్నారు. బడుగుల కోసం,ఎన్నో అద్భుతమైన పథకాలను తీసుకువచ్చి పేదలకు సేరువ చేసిన విషయం తెలిసిందేనని ఆయన తెలిపారు. బడుగులను కొందరు దూషిస్తే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఆదరించి దగ్గరకు తీశారని ఆయన గుర్తుచేశారు. ఎస్.సి,ఎస్.టి,బి.సి,(బడుగు బలహీన వర్గాలకు) లకు సంపూర్ణ న్యాయం చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుతో బడుగు బలహీన వర్గాలకు నేనున్నానంటూ సంకేతాలు ఇచ్చారని ఆయన చెప్పారు. ఎవరు,ఎవరు,ఎన్నెన్నీ ఊహల్లో తేలిపో యినా! ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది వై.సి.పి.పార్టీ నేనని రెండవసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి, ప్రభుత్వం ఏర్పాటు చేస్తారని ధీమా వ్యక్తంచేశారు.బడుగుల అభివృద్ధి కోసం నిరంతరం కృషి



చేస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించారని,జగన్మోహన్ రెడ్డిని మళ్లీ గెలుపు కోసం కృషి చేస్తారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. పక్కా ప్రణాళికతో ముందుకు వస్తున్నామని 175/175 తథ్యమని చంచలన వ్యాఖ్యలు చేశారు. ఎవరు ఎన్నీ కలలు కన్నా రంపచోడవరం నియోజకవర్గంలో వై.సి.పి.పార్టీ గెలవడం ఖాయం,ఎమ్మెల్యేగా నాగులపల్లి ధనలక్ష్మి,బంపర్ మెజారిటీ సాధించడం తథ్యమని ఆయన ధీమా వ్యక్తంచేశారు.

## తెలుగుదేశం పార్టీ మరియు జై భీమ్ దళిత సంఘాల నాయకుల ఆధ్వర్యంలో అన్నవరంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన



శంఖవరం మండలం అన్నవరం గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాలనలో సుమారుగా పది వేల వరకు దళితులపై హత్యలు జరిగాయాని, ఈ పాలనలో దళితుల 27పథకాలు మూతపడ్డాయాని, విజయవాడలో 125 విగ్రహం కూడ ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల తోనే నిర్మించారాని అక్షేపించారు, అంబేద్కర్ పై కపట ప్రేమను చూపించి మళ్ళీ దళితులను మోసం చేసే కార్యక్రమం నిన్న విజయవాడ లో జరిగిందని విమర్శించారు, దళితుడిని హత్య చేసి డోర్ డెలివరి చేసిన వైకాపా ఎమ్మెల్సిని నీ ప్రక్కన కూర్చుబెట్టుకొని దళితులకు ఏమి సందేశం ఇస్తున్నావని ప్రశ్నించారు, కోడి కత్తి కేసులో అరెస్ట్ అయిన శ్రీను ని సుమారు ఐదు సంవత్సరాలుగా జైలు లో ఉంచిన దుర్మార్గపు పాలనలో దళితులున్నారని గుర్తు చేశారు,

దళితులపై చిత్త శుద్ధి ఉంటే ఎస్సీ లకు సంబంధించిన 27 పథకాలను పునరుద్దరించలని డిమాండ్ చేశారు, కోడి కత్తి కేసులో నువ్వు వెళ్లి సాక్ష్యం చెప్పి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో జై భీమ్ రాష్ట్ర అధ్యక్షులు తంతటి కిరణ్ కుమార్, తెలుగుదేశం పార్టీ కాకినాడ జిల్లా కార్యదర్శి సరమర్ల మధుబాబు, దళిత సీనియర్ నాయకులు కోణాల రాములు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఆలపు సత్యనారాయణ, నందికొళ్ల హరీష్, ఎద్దు లోవరాజు, కోగురి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటా...

**– పిఠాపురం జనసేన నాయకులు డా.పిల్లా శ్రీధర్**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** ఎల్లప్పుడూ... పిఠాపురం నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటానని జనసేన నాయకులు పిల్లా శ్రీధర్ అన్నారు. పిఠాపురం జనసేన నాయకులు, కార్యకర్తల మధ్య పిల్లా శ్రీధర్ తన పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరంలో అధిక సంఖ్యలో రక్త దాతలు పాల్గొని రక్తదానం చేశారు. రక్తదాన శిబిరం, కేక్ కటింగ్ కార్యక్రమాల్లో పిఠాపురం జనసేన ఇంచార్జి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు పిల్లా శ్రీధర్ మాట్లాడుతూ... తమ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను నెరవేరుస్తూ... నియోజకవర్గ అభివృద్ధి సాధనకై కృషి చేస్తానని, నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పిల్లా శివశంకర్, వెన్నపు చక్రధర్ ఇతర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నలుగురం కలిసి ఓ మంచి పనికి పూనుకుంటే..

**– మీకోసం మేమున్నాం ఛైర్మన్ నీలి ప్రకాష్**





**వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ :** నలుగురం కలిసి ఒక మంచిపని చేయడానికి పూనుకుంటే సమాజంలో పేదరికం అనేదే కనిపించే అవకాశం లేదని మీకోసం మేమున్నాం ఛైర్మన్ నీలి ప్రకాష్ అన్నారు. శనివారం ఉదయం మీకోసం మేమున్నాం కార్యాలయంలో అరుదైన వ్యాధితో బాధపడుతున్న నిరుపేద కుటుంబానికి బొల్లి రూపారాణి (భర్త)వీర్రాజు, కుటుంబానికి 15,500/- రూపాయలు విస్సా నాగభూషణం, రిటైర్డ్ ఉపాద్యాయులు దొడ్డి తాతారావు చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా మీకోసం మేమున్నాం సంస్థ ఛైర్మన్ నీలి ప్రకాష్,మాట్లాడుతూ సమాజంలో ఎన్నో కుటుంబాలు వైద్యం అందక, ఆర్థిక పరిస్థితి బాగాలేక ఎన్నో కష్టాలు పడుతున్నారని,అలాంటి పేదల కోసం,ఈ సంస్థ పనిచేస్తుందని ఆయన తెలిపారు. వైద్య సేవలు,ప్రతీ ఆదివారం ఉచిత భోజనాలు, నిరుపేద విద్యార్థులకు సహాయ సహకారాలు, ఉచిత మెడికల్ క్యాంపులు,పెట్టి ఉచిత మందులు ఇవ్వడం జరుగుతుందనిఆయన వివరించారు. గృహ వసతి లేని కుటుంబాలకు,ఎన్నో సందర్భాల్లో అండగా నిలిచి సంస్థ ద్వారా సహాయ సహకారాలు అందిచామని ఆయన చెప్పారు. పేదలకు ఆపన్న హస్తం అందించడంలో మన టీమ్ ముందుండే విధంగా అందరూ సహకరిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బేతా ప్రతాప్,దొడ్డి సూర్య చంద్రరావు,(సూరిబాబు)కొమ్మినేని నాగేశ్వరరావు, కోమరవరపు రవి,తదితరులు పాల్గొన్నారు.

## 40వ రోజుకు చేరిన అంగన్వాడీల నిరవధిక నిరాహార దీక్ష



**పెరవలి,మేజర్న్యూస్ :** పెరవలి తాసిల్దార్ కార్యాల యం వద్ద పెరవలి మండలం అంగన్వాడీలు చేస్తున్న సమ్మె 40 వ.రోజుకు చేరినది. ఈ సందర్భంగా అంగన్వాడి నాయకులు మాట్లాడుతూ అంగన్వాడి సమ్మె రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ మొండి వైఖరికి గత 40 రోజుల నుండి సమ్మె చేస్తుంటే ప్రభుత్వ ఎటువంటి స్పందన లేదు తెలంగాణ కంటే అదనంగా రాష్ట్ర ప్రభుత్వం జీతాలు ఇవ్వాలి తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల్లో కనీస వేతనం 24000 కేరళ రాష్ట్రంలో 14000 కనీస వేతనం ఇస్తున్నారన్నారు రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి సమస్య పరిష్కారం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి లక్ష్మి కుమారి కార్యదర్శి నాగవేణి విశాలి శాంత కుమారి రామలక్ష్మి కే.లక్ష్మి మాధురి మమత కార్యకర్తలు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# ఉదయ్ కుమార్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ విజేత చిత్రాడ సీపీ హార్డ్ హిట్టర్స్



**యు.కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** పిఠాపురం నియోజవర్గం యు.కొత్తపల్లి మండలం రమణక్కపేట గ్రామంలో ఉదయ్ కుమార్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ గ్రామ సీనియర్ ప్లేయర్ ఆధ్వర్యంలో 2024 జనవరి 12 న ప్రారంభం అయిన ఉదయ్ కుమార్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ఈరోజు నిర్వహించడం జరిగింది. మొత్తం 48 జట్లు టోర్నమెంట్ లో పాల్గొనగా చిత్రాడకు చెందిన చిత్రాడ సీపీ హార్డ్ హిట్టర్స్ 11 జట్టు మరియు రమణక్కపేట11 జట్టు ఫైనల్ కు చేరడం జరిగింది. ఈ ఫైనల్ మ్యాచ్‌లో సి పి చిత్రాడ హార్డ్ హీటర్స్ జట్టు ఘన విజయం సాధించింది. ఈ ఫైనల్ మ్యాచ్ కు ముఖ్య అతిథిగా గ్రామ పెద్దలు హాజరై విన్నర్ మరియు రన్నర్స్ కు ట్రోఫీ మరియు క్యాష్ ప్రైజ్ అందించడం జరిగింది. ఈ టోర్నమెంట్ లో గెలుపొందిన చిత్రాడ జగదీష్ 10,000 రూపాయల క్యాష్ ప్రైజ్ మరియు రన్నర్‌గా నిలిచిన రమణక్కపేట జట్టుకు 6000 రూపాయల క్యాష్ ప్రైజ్ అందించడం జరిగింది. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ గా కుమార్ నిలిచారు. ఈ మ్యాచ్ లో ముందుగా చిత్రాడ 12 ఓవర్లకు 104-8 పరుగులు చేయగా రమణక్కపేట 33-10 ఆల్ అవుట్ అవటం జరిగింది

ఈ సందర్భంగా చిత్రాడ జట్టు కెప్టెన్ జగదీష్ మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ చాలా అద్భుతంగా కండక్ట్ చేస్తూ ఆర్గనైజింగ్ ఎంపైరింగ్ ఇబ్బంది లేకుండా చక్కగా నిర్వహించారని అభినందనలు తెలియజేస్తూ అలాగే మా జట్టు సీనియర్ ఆటగాళ్లు మాస్టారు, శివ నాగు, సత్తి, జాన్, కుమార్,పండు, భవాని, కృష్ణ, వెంకటరత్న, వీరు, హేమంత్, శ్రీను, రాజేష్, వీరబాబు, సూరిబాబు, గణేష్, పి.వి, శ్రీను, బౌలింగ్ బ్యాటింగ్ లో మంచి ప్రదర్శన చూపించి ఫైనల్లో విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించిన ప్రతి ఒక్కరికి అభినందన తెలియజేయడం జరిగింది.

## భక్తులతో పోటెత్తిన వెంకన్న ఆలయం



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** కోనసీమ తిరుమలగా విరాజిల్లుతున్న వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి ఆలయం శనివారం భక్తులతో పోటెత్తింది. ఏడు శనివారాల వెంకన్న దర్శనం ఏడేడు జన్మల పుణ్యఫలం అనే నానుడితో తెలుగు రాష్ట్రాల నుండి వేలాది మంది భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించి మొక్కుబడులు తీర్చుకున్నారు. స్వామివారికి సుప్రభాత సేవ, నీరాజనం మంత్రపుష్పం, పుణ్యా వచనం, కళ్యాణం వంటి కార్యక్రమాలను అర్చక బృందం వైభవంగా నిర్వహించారు. వచ్చిన భక్తులకు ప్రసాద వితరణ అనంతరం అన్నదానం నిర్వహించారు. శనివారం స్వామివారి ఆదాయం రూ.26 లక్షలు సమకూరింది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చైర్మన్ రుద్రరాజు రమేష్‌రాజు, ఈవో ముదునూరు సత్యనారాయణ రాజు, ఎస్ఐ బి.వై.కిరణ్ కుమార్, కమిటీ సభ్యులు, సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## ఘనంగా శ్రీరామ మహా శోభాయాత్ర

**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** ప్రపంచవ్యాప్తంగా భక్తులు ధరిస్తున్న అయోధ్య శ్రీరామ మందిరం ప్రారంభోత్సవం ఈనెల 27వ తేదీన జరుగుతున్న సందర్భముగా అంబాజీపేటలో రామ భక్తుల ఆధ్వర్యంలో శ్రీరామ మహాసభ యాత్ర శనివారం ఘనంగా నిర్వహించారు. అంబాజీపేట పెద్దవీధిలో వేంచేసి ఉన్న శ్రీరామాలయం నందు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుందరకాండ పారాయణ కావించారు. అనంతరం శ్రీరామాలయం నుండి రామభక్తులు ద్విచక్ర వాహనములపై కాషాయండాలతో జై శ్రీరామ్ జై శ్రీరామ్ అంటూ నినాదాలతో భారీగా శ్రీరామ్ మహాసభ యాత్ర మండలవ్యాప్తంగా జరిగింది. ఈ శోభాయాత్రకు ప్రతి గ్రామంలోని రామ భక్తులు ఘన స్వాగతం పలికారు. ఈ శోభాయాత్ర లో ప్రతి గ్రామం నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీరామ మహా శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. శ్రీరామ మహా శోభయాత్రలో పాల్గొన్న భక్తులకు ప్రసాదం, పులిహార, త్రాగునీరు గ్రామస్తులు అందించారు. అనంతరం అంబాజీపేట శ్రీరామాలయం వద్ద దాతల సహకారంతో శోభాయాత్రను ఘనంగా నిర్వహించిన సందర్భంగా కొల్లూరి చంటి ని రామభక్తులు ఘనంగా సత్కరించారు.





# జోష్ నింపిన మోడరన్ హైస్కూల్ వార్షికోత్సవం



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మక కళలను వెలికితీసి వారిని అనేక రంగాలలో ముందు వరుసలో నిలపడానికి దోహద పడే స్కూల్ వార్షికోత్సవాలను ప్రతీ విద్యా సంవత్సరం క్రమం తప్పకుండ నిర్వహించటం సంప్రదాయంగా భావించే మోడరన్ హైస్కూల్ వార్షికోత్సవం శనివారం జోష్ ఫుల్ గా జరిగింది. ఈ సందర్భంగా మోడరన్ విద్యాసంస్థల అధినేత లయిన్ జి.వి.రావు విద్యార్థులను, కార్యక్రమానికి హాజరైన తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ ఒత్తిడితో కూడిన విద్యను కాకుండా మక్కువతో కూడిన విద్యను గత 46 విద్యా సంవత్సరాలుగా అందజేస్తున్నామని, మోడరన్ విద్యాసంస్థల్లో విద్యను అభ్యసించి అనేక రంగాల్లో వేలాది మంది విద్యార్థులు స్థిరపడటం తనకు, మోడరన్ సిబ్బందికి ఎంతో ఆనందాన్ని ఇస్తుందని పేర్కొన్నారు.

అనంతరం హైస్కూల్ అకడమిక్ డైరెక్టర్ ఆర్ ఉమాదేవి మాట్లాడుతూ ప్రతి విద్యార్థులను ఏదో కళ అంతర్లీనంగా ఉంటుందని, అటువంటి ప్రావీణ్యాన్ని గుర్తించి విద్యార్థులకు చేదోడు వాదోడుగా నిలవడానికి ఇటువంటి వార్షికోత్సవాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను అబ్బురపరిచాయి. విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణలో తళుక్కున మెరిసారు. ఇటీవలే ఎస్సై పోస్ట్ సాధించిన మోడరన్ విద్యాసంస్థల పూర్వవిద్యార్థులు ఎం.సత్య, కె.సూర్య వంశీ ఈ కార్యక్రమనికి ఇన్‌స్పైరింగ్ జెమ్స్‌గా విచ్చేసి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పాఠశాల హెడ్ మాస్టర్ ముత్యాల చిట్టిబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ పి.వెంకటేశ్వర్లు, డిగ్రీ అకడమిక్ డైరెక్టర్ కె.సాయిరాంచౌదరి, ఇంటర్మీడియట్ ప్రిన్సిపాల్ సి.హెచ్.రాజేష్, హైస్కూల్ స్టాఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతీ కుటుంబానికి బీమా ఎంతో అవసరం

– రేఖపల్లి సర్పంచ్ పూనెం సరోజిని



**వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ :** ప్రతీ కుటుంబానికి ప్రభుత్వం బీమా సౌకర్యం కల్పించడంఎంతో మేలని రేఖపల్లి సర్పంచ్ పూనెం సరోజిని అన్నారు.శనివారం వరరామచంద్రాపురం మండల పరిధిలోని రేఖపల్లి పంచాయతీలో కె వీరబాబు హఠాన్మరణం చెందారు. ప్రాధమిక ఖర్చులకు10,000/- రూపాయల నగదును స్థానిక సర్పంచ్ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో వై.సి.పి. మండల అధ్యక్షులు మాదిరెడ్డి సత్తిబాబు, ఎస్.సి.ఎస్.టి.కమీషన్ సభ్యులు చిక్కాల బాలకృష్ణ(బాలు)సీనియర్ నాయకులు మామిడి రాజు,సి.పి.ఎం.పార్టీ జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ,సచివాలయ సిబ్బంది బుచ్చిరాజు, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ జనవరి 21న విజయవాడకు తరలిరావాలి

– జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు అరిగెల అరుణ కుమారి



**పెరవలి, మేజర్‌న్యూస్ :** దివంగత వైస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తె షర్మిళ రెడ్డి ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలుగా ఈనెల 21వ తారీకు ఆదివారంవిజయవాడలోని ఆంధ్రరత్న భవన్‌లో భాధ్యతలు తీసుకొంటున్నారు. రాజశేఖర్ రెడ్డి ఆశయలతో ముందుకు వస్తున్న షర్మిల రెడ్డిని ఆశీర్వదించి ఆమె వెంట నడుస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతనికి కృషి చెయ్యాలని,విజయవాడలో జరిగే ప్రమాణ స్వీకార కార్యక్రమం నకు తూర్పు గోదావరి లో ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, రాజశేఖర్ రెడ్డి అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు అరిగెల అరుణ కుమారి జనవరి 20వ తేదీ శనివారం పెరవలి మండలం ముక్కామల లోని ఆమె స్వగృహంలో మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లా కు చెందిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఈ వేడుకకు పెద్ద ఎత్తున విజయవాడ తరలిరావాలని ఆమె పిలుపునిచ్చారు.

## కొనసాగుతున్న అంగన్వాడీల నిరాహార దీక్షలు



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** అంగన్వాడి వర్కర్ల నిరసన నిరాహార దీక్షలు 40 రోజులుగా కొనసాగుతున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ప్రజా సంఘాల నాయకులు విమర్శించారు. స్థానిక పిఠాపురం ఎమ్మార్వో కార్యాలయం వద్ద దీక్ష శిబిరం వద్దకు ప్రజా సంఘాలు, సిపిఎం పార్టీ సిఐటియు నాయకులు అంగన్వాడీల దీక్షలకు మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు కోనేటి రాజు,కే చిన్న విశ్వనాథం, వీరబాబు, మోహనా చార్యులు మాట్లాడుతూ. అంగన్వాడి వర్కర్లకు కనీస వేతనం నెలకు 24 వేల రూపాయలు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్, గ్రాడ్యుటి సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీల నిరవధిక దీక్షలకు ప్రభుత్వం వెంటనే స్పందించి... సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో ప్రజా సంఘాలు వీరికి మద్దతుగా నిలిచి ప్రత్యక్ష పోరాటంలో పాల్గొనడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు, విజయశాంత, నళిని, వెంకటలక్ష్మి, సూర్య కాంతం, రాఘవ, నాగ గన్నిక, దుర్గ, శ్రీలక్ష్మి, సుజాత, నూకరత్నం, ప్రభ, గౌరీ, భవాని పాల్గొన్నారు.

## 44వ డివిజన్‌లో 'సమాజానికి మీరే గౌరవం..కావాలి మాకు మీ అనుభవం'





**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ సిటిలో జనసేన పార్టీ కాకినాడ సిటీ ఇంచార్జ్ ముత్తా శశిధర్ సూచనలతో కాకినాడ సిటిలోని సీనియర్ సిటిజన్స్ ని గౌరవించుకుని వారి అనుభవ పాఠాలతో సూచనలు కోరుతూ సమాజానికి మీరే గౌరవం, కావాలి మాకు మీ అనుభవం కార్యక్రమం రావిపాటి వేంకటేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం 44వ డివిజన్ ద్వారకా నగర్ శారదమ్మ గుడి ప్రాంతంలో జరిగింది. సమాజంలో వివిధరకాల వయసులవారు ఉంటారనీ, చిన్న వయసు పిల్లలకు పెద్దవారు తమ అనుభవాల సారాన్ని చెప్పి వారికి మార్గనిర్దేశం చేయడం మన సంస్కృతి అన్నారు. సీనియర్ సిటిజన్స్ ని గౌరవించుకోడం మన సాంప్రదాయమన్నారు, ఇందులో భాగంగా నగరంలో వీరిని కలిసి ఆశీర్వాదాలు తీసుకుని జనసేన పార్టీకి వీరియొక్క సలహాలు, సూచనలను అందించవలసినదిగా కోరారు. సమాజంలో వివిధ వర్గాలు ఎదుర్కొంటున్న అసమానతలను రూపుమాపేందుకు వీరి అనుభవంతో మెరుగైన మార్గాన్ని జనసేన పార్టీకి తమ నాయకుడు పవన్ కళ్యాణ్ కి అందించవలసినదిగా పోస్టల్ కవర్లను అందచేస్తూ కోరారు. ఈ కార్యక్రమంలో ముమ్మిడి రవిచంద్ర, తుమ్మలపల్లి సీతారాం, చొడపునీడి రామ సతీష్ తుమ్మలపల్లి వీరభద్రరావు దేవర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన మత్స్యకార విభాగ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా మల్లాడి రాజు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ మత్యకార విభాగ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడిగా మల్లాడి రాజు నియమితులయ్యారు. ఈ మేరకు జనసేన పార్టీ రాష్ట్ర మత్యకార విభాగ అధ్యక్షుడు బొమ్మిడి నాయకర్ మల్లాడి రాజుకు నియమకా పత్రాన్ని అందించారు. శనివారం ఈ నియామక పత్రాన్ని అందుకున్న అనంతరం కాకినాడ చేరుకున్న మల్లాడి రాజు స్పందించారు. కాకినాడ నగరంలో గత 25 ఏళ్లుగా రాజకీయ పార్టీలలో వారు నియమించిన బాధ్యతలను శక్తి మేరకు నిర్వహించానన్నారు. ముఖ్యంగా ఎంఎస్ఎన్ పరిరక్షణ సమితి చైర్మన్గా బాధ్యతలు నిర్వహిస్తూ ఆస్తులను అన్యాక్రాంతం కాకుండా అందరితో ఐక్యంగా కలిసి పలు దఫాలుగా వివిధ రూపాల్లో ఉద్యమాలు చేశామన్నారు. దాన్ని గమనించిన పవన్ జనసేనాని పవన్ తనను మత్యకార విభాగంలో జిల్లా అధ్యక్షుడిగా నియమించడం చాలా ఆనందకరమన్నారు. తన నియమాకానికి సహకరించిన నాయకులతో పాటు జనసేనాని పవన్ కళ్యాణ్, బొమ్మిడి నాయకర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో జనసేన-టీడీపీ కూటమి విజయం సాధించి అన్ని వర్గాల ప్రజలకు సుపరిపాలన అందిస్తుందని మల్లాడి రాజు చెప్పారు.

## జనావాసాలకు దూరంగా 'కోతులు' తరలింపు



**రంపచోడవరం, మేజర్‌న్యూస్ :** ఎన్నో సంవత్సరాలుగా రంపచోడవరంలో ప్రజలను, వ్యాపారులను ముప్పు తిప్పలు పెడుతున్న కోతులను పట్టుకోవడానికి బోనులు ఏర్పాటు చేశారు. రంపచోడవరం ప్రజలు అభ్యర్థన మేరకు సర్పంచ్ మంగా బొజ్జయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. రంపచోడవరం గ్రామంలో ఇన్నాళ్లుగా ప్రజలను, వాహనదారులను ముఖ్యంగా చిన్నపిల్లలపై కోతులు దాడి చేసి తీవ్రంగా గాయపరుస్తున్నాయి. ప్రజలను, వ్యాపారులను ఎన్నో విధాలుగా ఇబ్బంది పెడుతున్న కోతులను పట్టించి, సురక్షితంగా జనావాసాలకు దూరంగా అటవీ ప్రాంతంలో వదిలిపెట్టడం జరుగుతుందని తెలియజేశారు. ఇప్పటివరకు గ్రామంలో రంప రోడ్డు, గంగాలమ్మ గుడి వీధి, సంత మార్కెట్ వీధుల్లో సుమారు 500 కోతులను పట్టించడం జరిగింది. కాగా రంపచోడవరంలో మరో 20 రోజులపాటు స్పెషల్ డ్రైవ్ చేపట్టి మిగతా వీధుల్లో ఉన్న కోతులను పట్టించడం జరుగుతుందని పంచాయతీ సిబ్బంది తెలిపారు. గ్రామానికి దూరంగా మారేడుమిల్లి - చింతూరు మధ్య ఘాట్ రోడ్డు అటవీ ప్రాంతంలో కోతులను వదిలివేయాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

## గ్రామీణ యవతకు అవకాశాలు -నాక్ ఏడీ జున్నూరు రాజు

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** గ్రామీణ యవతకు నేషనల్ క్వాలిఫికేషన్ ఫ్రేమ్ వర్క్ పరిధిలో, లెవెల్- 5, ప్లంబింగ్ సూపర్వైజర్ కోర్స్‌లో, ప్రవేశ అవకాశం కల్పించనున్నట్లు ధవళేశ్వరం నేషనల్ అకాడమీ కన్స్ట్రక్షన్, అసిస్టెంట్ డైరెక్టర్ జున్నూరు రాజు శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు.
ధవళేశ్వరం నేషనల్ అకాడమీ కన్స్ట్రక్షన్ ద్వారా నేషనల్ క్వాలిఫికేషన్ ఫ్రేమ్ వర్క్ పరిధిలో, లెవెల్- 5, ప్లంబింగ్ సూపర్వైజర్ కోర్స్ లో యువతకు అవకాశం కల్పించడం జరుగుతుందని, ఇందుకు సంబంధించి 21 నుంచి 35 సంవత్సరాల మధ్యగల వయస్సు గలవారై ఉండాలన్నారు. విద్యార్హతలకు సంబంధించి 10వ2, ఐ.టి.ఐ ఆ పైన చదివిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పైన తెలిపిన అన్ని కోర్సుల్లో 3 నెలలు వసతి సౌకర్యం ఇచ్చి నిర్వహించడం జరుగుతుందన్నారు. త్వరలో తగిన సంఖ్య తో అభ్యర్థులు రాగానే ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ప్రముఖ అసెస్మెంట్ ఏజెన్సీతో అస్సేస్మెంట్ జరుగు తుందని, మెరుగైన అవకాశలు అందుకో గల నైపుణ్యాలు పొందేందుకు ఇది మంచి తరుణ మని అసిస్టెంట్ డైరెక్టర్ జున్నూరు రాజు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.
కౌన్సిలింగ్ కొరకు మొబైల్ నెంబర్ కు 9493093080, సంప్రదించవచ్చునని తెలిపారు.

## రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యాలయం ప్రారంభం





కాకినాడ, మేజర్ న్యూస్ : జెఎన్‌టియుకె ప్రాంగణంలో శనివారం ఉదయం యూనివర్సిటీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యాల యాన్ని ఉపకులపతి ప్రొ. జివిఆర్. ప్రసాద రాజు ప్రారంభిం చారు. కార్యక్రమానికి అసోసియేషన్ అధ్యక్షులు మరియు మాజీ రెక్టార్ ప్రొ.బి.ప్రభాకరరావు అధ్యక్షత వహించగా ఉపకులపతి ప్రొ. జివిఆర్. ప్రసాద రాజు ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాద రాజు మాట్లాడుతూ యూనివర్శిటీ అభివృద్ధిలో రిటైర్డ్ ఉద్యోగుల పాత్ర మరువలేనిదన్నారు. రిటైర్డ్ ఉద్యోగులు అందరూ పరస్పరం సహకరించుకుని స్నేహపూర్వక వాతావరణంలో తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అనంతరం రిటైర్డ్ ఉద్యోగులు ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజుని పూలమాలలు, శాలువాతో సత్కరించి పదవీ విరమణ చేసిన ఉద్యోగుల కోసం కార్యాలయం కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొ.ఎల్.సుమలత, టీచింగ్ & నాన్ టీచింగ్ సిబ్బంది, అసోసియేషన్ గౌరవాధ్యక్షులు డా.జి.రఘురామ్, ఉపాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వరరావు, ట్రెజరర్ ఎం.వీరన్న, సెక్రటరీ సిహెచ్.వెం కట్రావు, జాయింట్ సెక్రటరీ పి.రామారావు, రిటైర్డ్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## కోట కౌన్సిల్ సమావేశం వాయిదాకు చర్యలు

**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట మున్సిపాలిటీ లో ఈనెల జరగాల్సిన కౌన్సిల్ సాధారణ సమావేశం ఈనెల 24 అనగా బుధ వారం నాటికి వాయిదా పడినట్లు మునిసిపల్ కమీషనర్ జాస్తి రామారావు తెలిపారు. శనివారం ఆయన ఒక ప్రకటనలో తెలుపుతూ ఈనెల 22వ తేదీన జరగాల్సిన కౌన్సిల్ సమావేశం అదేరోజు అయోధ్యలో రామ మందిరం ప్రారంభోత్సవం ఉన్న కారణంగా కొందరు గౌరవ సభ్యులు సమావేశానికి హాజరు కాలేని పరిస్థితులున్నా యన్నారు. సమావేశ ఎజెండాలో సామర్లకోట పట్టణ అభివృద్ధికి సంబంధించి పలు అంశాలు అజెండాలో పొందు పరిచినందున సభ్యులందరూ సమావేశానికి హాజరుకావాలనే ఉద్దేశ్యంతో సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు చెప్పారు. ఈ మార్పును గౌరవ సభ్యులు గమనించి 24న జరిగే సమావేశానికి అందరు హాజరు కావాలని కమీషనర్ రామారావు కోరారు.

## చదివిన కళాశాలకు చేయూత



ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : మహాత్మా గాంధీ కళాశాల పూర్వ విద్యార్థి, ఆత్రేయపురం గ్రామానికి చెందిన యాతం సంతోష్ ఉద్యోగరీత్యా అమెరికాలో ఉంటున్నారు. తెలుగు అసోసియేషన్ సభ్యుడిగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తాను చదువుకున్న విద్యాసంస్థకు 40 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కళాశాల అభివృద్ధికి తన కుటుంబ సభ్యుల ద్వారా కరస్పాండెంట్ సెక్రెటరీ పి.ఎస్. రాజుకు అందజేశారు. సంతోష్ కుటుంబ సభ్యులైన వెంకటేశ్వరరావు, సూర్య నాగమణి, డాక్టర్ బాలాజీ, సురేష్, రేవతికి ప్రిన్సిపాల్ బి.వి.ఆర్. కృతజ్ఞతలు తెలియజేశారు.

# డిమాండ్లు నెరవేర్చే వరకు పోరాడుతాం..

## – తగ్గేదేలే అంటున్న అంగన్వాడీ సిబ్బంది..



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ వర్కర్లు తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని నిరసన తెలియజేశారు. నిరవధిక సమ్మె శనివారం కు 40వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కొత్తపేట నియోజకవర్గ అంగన్వాడీ వర్కర్లు భారీ ర్యాలీ చేపట్టారు.స్థానిక ఎంపిడివో కార్యాలయం వద్దనుండి పాత బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా అంగన్వాడీ నాయకులు మాట్లాడుతూ ఎస్మా ఉపయోగిస్తేతస్మాత్జాగ్రత్తని ప్రభుత్వానికి హెచ్చరిక జారీ చేశారు.పోరాడి తమ హక్కులు సాధించుకుందామని కొత్తపేట ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీకార్యకర్తలుఆయాలు పిలుపుని చ్చుకున్నారు.ప్రభుత్వం ఉద్యమాలను అణిచివేయలని చూస్తే బెదరబో మని హెచ్చరించారు. తమడిమాండ్లు నెరవేర్చాలంటూ ప్రభుత్వం ఇచ్చిన షాకోజ్ నోటీస్ బదులుగా కొత్తపేట అంగన్వాడి కార్యకర్తలు శనివారం రాస్తారోకో చేశారు. సీఐటీయూ పిలుపుమేరకు తమ డిమాండ్లు నెరవేర్చాలని నినాదాలు చేశారు.జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాక ముందు తెలంగాణ అంగన్వాడీల కంటే ఏపీ అంగన్వాడీలకు వెయ్యి రూపాయలు అదనంగా వేతనం ఇస్తామని మాటిచ్చారన్నారన్నారు. నాలుగేళ్లు అయినా తమ డిమాండ్లు నెరవేర్చలేదని వాపోయారు.నలబై రోజులుగా ఉద్యమం చేస్తున్న మాపై ఎస్మా చట్టం ప్రవేశ పెట్టడం షాకోజ్ నోటీసులు అందించడం దారుణమన్నారు. చట్టాలతో ఉద్యమాలు అణచివేయడం దారుణమన్నారు. వెంటనే ప్రభుత్వం ఎస్మా చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.మాట నిలుపుకుని తమ వేతనాలు పెంచాలని వారు డిమాండ్ చేశారు. గత కొన్ని రోజుల నుంచి సమ్మె చేస్తున్నా ప్రభుత్వం కఠినంగా వ్యవహరించడం పట్ల వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాల అంగన్వాడీల సిబ్బంది పాల్గొన్నారు.

# జనసేనలో చేరిన పల్లికొండ.. - పార్టీ గెలుపుకు కృషి చేస్తా..



**కొత్తపేట,మేజర్న్యూస్ :** జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు నచ్చే జనసేన పార్టీలోకి చేరుతున్నట్లు కొత్తపేట మాజీ సర్పంచ్ పల్లికొండ సుధీర్ తెలిపారు. తెదేపాలో పలు బాధ్యతలు చేపట్టి అనేక సేవలందించారు. జనసేన సిద్ధాతంతాలు నచ్చడంతో తెదేపా కు రాజీనామా చేసి కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం పల్లికొండ సుధీర్ జనసేన పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా పల్లికొండ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ అణగారిన దగాపడ్డ పేద బలహీన వర్గ యువత మహిళల వెనుకబాటుతనాన్ని ప్రశ్నించేందుకు పార్టీ పెట్టారన్నారు.ఏదో చేయాలని తపనతోనే పవన్ రాజకీయాల్లోకి వచ్చారన్నారు.బండారు శ్రీనివాస్ నాయకత్వంలో తమ సేవలు అందించి పార్టీ గెలుపుకు కృషిచేస్తానని ఆయన తెలిపారు. అనంతరం బండారు శ్రీనివాస్ మాట్లాడుతూ పల్లికొండ సుధా సుధీర్ కు జనసేన పార్టీలో సముచితమైన స్థానం కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శిలు, మండల అధ్యక్షులు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

## విలిన మండలాల సమస్యలు చంద్రబాబు దృష్టికి

# ముంపు ప్రాంతాలన్నిటిని ప్రత్యేక జిల్లాగా ప్రకటిస్తానని హామీ

## – మువ్వా శ్రీనివాస్ ఆధ్వర్యంలో చంద్రబాబును కలిసిన ముంపు మండలాల నాయకులు...



**ఎటపాక, మేజర్ న్యూస్ :** ముంపు మండలాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా నాయకులు మువ్వా శ్రీనివాస్,తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు ఆధ్వర్యంలో టీడీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. అల్లూరి సీతారామ జిల్లాలోని అరకువాలిలో రా కదిలి రా అనే బహిరంగ సభను శనివారం నిర్వహించారు.

ఈ బహిరంగ సభకు అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి మువ్వా శ్రీనివాస్ ఆధ్వర్యంలో విలీన మండలాల టీడీపీ హాజరయ్యారు.ముందుగా చంద్రబాబు ను దూష్యాలువుతో సత్కరించి మెమెంటో అందజేశారు. అనంతరం విలీన మండలలా సమస్యలను టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.ఆయన వెంటనే స్పందించి టీడీపీ అధికారంలోకి రాగానే విలీన మండలాలన్నిటికి ప్రత్యేక జిల్లాను ఏర్పాటు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా మువ్వా శ్రీనివాస్ మాట్లాడుతూ ముంపు మండలాల ప్రజలు జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే 300 కిలోమీటర్లు వెళ్లాల్సి వస్తుందని ఆయన అన్నారు.వైసీపీ పరిపాలన లో ముంపు మండలాల ప్రజలు ఎన్నో కష్టాలు పడుతున్నారని,వైయస్ జగన్మోహన్ రెడ్డి పోలవరాన్ని గోదావరిలో ముంచాడని ఆయన అన్నారు. చంద్రబాబుతో ముంపు మండలాల ప్రజలకు న్యాయం జరుగుతుందని, టీడీపీ అధికారం రాగానే ముంపు ప్రాంతాలన్నిటికీ కలిపి జిల్లాను ఏర్పాటు చేస్తానని చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని,ఆయనకు ముంపు మండలాల ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు ఆయన అన్నారు.వైకాపా పాలనలొ అవినీతి అరాచకమే తప్ప అభివృద్ధి లేదన్నారు.సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి చేయగల సత్తా ఒక టిడిపి పార్టీకి మాత్రమే ఉందని ఆయన అన్నారు.ముంపు ప్రాంతాలలోని గిరిజనుల పొట్ట కొట్టే ప్రభుత్వం వైకాపా ప్రభుత్వమని, గిరిజనులను నమ్మించి గొంతు కోసిన వ్యక్తి జగనని ఆయన విమర్శించారు. రాష్ట్రానికి జగన్ శని లాగా దాపరించిందని,రాష్ట్రం అన్ని రకాలుగా నాశనం అయిపోయిందని, అధికారులకు వచ్చిన,వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని, దాచుకోవడం దోచుకోవడం తప్పరాష్ట్రానికి జగన్మోహన్రెడ్డి చేసిందేమీ లేదన్నారు.రాష్ట్రానికి మంచి రోజులు వస్తున్నాయని, రానున్న ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయమని,వచ్చే వన్నీ మంచి రోజులే అని,చంద్రబాబుతో ముంపు మండలాల ప్రజలకు తగిన న్యాయం జరుగుతుందని ఆయన అన్నరు.ఈ కార్యక్రమంలొ తెలుగు యువత మండల అధ్యక్షులు నల్లజాల మధు,ఐ టీడీపీ క్లస్టర్ ఇంచార్జి బాచినేని శ్రీకాంత్,కోడి కాంతారావు,పసుపులేటి రాంబాబు,టీడీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలంటూ రాజవొమ్మంగిలో రాస్తారోకో..



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** అంగన్వాడిల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం ప్రజా సంఘాల నాయకులు ఆధ్వర్యంలో అంగన్వాడీలు రాజవొమ్మంగిలో రాస్తారోకో నిర్వహించారు. గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.రామరాజు తదితరులు అంగన్వాడీల ఆందోళనలకు మద్దతుగా స్థానిక అల్లూరి జంక్షన్ వద్ద ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు, జిల్లా ఉపాధ్య క్షులు పి రామరాజు మాట్లాడుతూ ,అంగన్వాడి వర్కర్లు,హెల్పర్లు, మినీ వర్కర్లు వారి సమస్యలు పరిష్కరించాలని 40 రోజుల నుంచి సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమన్నారు. ఇప్పటికైనా సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి స్పందించి అంగన్ వాడీల న్యాయమైన కోరికలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలను ఐక్యపరిచి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరుగు తుందని రామరాజు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సం ఘాల నాయకులు బాబురావు, అంగన్వాడి యూనియన్ నాయకులు సిహెచ్ కుమారి,పెద్ద సంఖ్యలో అంగన్వాడీలు వున్నారు.

## విద్యుత్ ఉద్యోగుల 9వ ఇంటర్ డివిజన్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్



**రాజానగరం,మేజర్న్యూస్:**ఏపిఈపిడిసిఎల్,ఉమ్మడితూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం సర్కిల్ విద్యుత్ ఉద్యోగుల 9వఇంటర్ డివిజన్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ “ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ’ రాజమహేంద్రవరం నందు శనివారం (20/01/2024) నుండి నిర్వహిస్తున్నట్లుసూపెరింటెండింగ్ ఇంజనీర్, ఆపరేషన్, రాజమహేంద్రవరం సర్కిల్, టి.వి.ఎస్.ఎన్. మూర్తి ఒక ప్రత్రికా ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 9.00 గంటలుకు ప్రొఫెసర్ కె.పద్మరాజు, వైస్ ఛాన్సలర్, ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ రాజమహేంద్రవరం సూపెరింటెండింగ్ ఇంజనీర్, టివి ఎస్ఎన్మూర్తి 9వఇంటర్ డివిజన్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ను ప్రారంభించారన్నారు. ఈ క్రీడా పోటీలలో రాజమహేంద్రవరం సర్కిల్ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని విద్యుత్ ఉద్యోగులు అందరూ పాల్గొనడం జరిగిందన్నారు. షటిల్ బ్యాడ్మింటన్ ఉ .11:30 గంటలకు బ్యాడ్మింటన్ కోర్ట్, గెయిల్ ఆఫీస్ వెనుక వైపు, ఏ వి అప్పారావు రోడ్, రాజమహేంద్రవరం. అదే విధంగా క్రికెట్ పోటీలు శనివారం సాయంత్రం 06.00 గంటల నుండి కాకినాడ వద్ద గల రామేశ్వరం గ్రామంలో జరు గును. మహిళల విభాగం అంశాలకు సంబంధించిన ఆటల పోటీలు అన్ని కుడా ది. 22.01.2024 న సోమవారం సర్కిల్ ఆఫీస్, రాజమహేంద్రవరం నందు ఉదయం 09.00 గంటల నుండి జరుగును. మిగిలిన స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అన్ని కూడా ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ, రాజమహేంద్రవరం నందు శని, ఆది వారాల్లో జరుగుతాయని సూపెరింటెండింగ్ ఇంజనీర్,ఆపరేషన్, రాజమహేంద్రవరం సర్కిల్ టి.వి.ఎస్.ఎన్. మూర్తి తెలిపారు. రాజమహేంద్రవరం అర్బన్ డివి జన్, రాజమహేం ద్రవరం రూరల్ డివిజన్, రంపచో డవరం డివిజన్, రామచం ద్రపురం డివిజన్, అమలాపురం డివి జన్, కాకి నాడ డివిజన్, పెద్దాపురం డివిజన్, జగ్గంపేట డివిజన్, రాజమ హేంద్రవరం సర్కిల్ ఆఫీస్ ఎంఆర్టి డివిజన్ లకు ఈ పోటీలలో పాల్గొంటున్నాయని తెలిపారు